కాక్ వెళ్ళాము. అక్కడ రెండు రోజులున్నాము.

## బాంక్ కాక్

బాంక్ కాక్‌లో ఫ్లోటింగ్ మార్కెట్ చూడదగినది. నదిలో బోటులో వెళ్ళాలి ఆ మార్కెట్‌కు. ఆ బోటు ప్రయాణం ఆహ్లాదకరంగా వుంటుంది. నది మధ్య బోటులో వెళుతూంటె ఇరుప్రక్కల చెక్కలతో నీటిలో నిర్మించిన యిళ్ళు వింతైన దృశ్యం. అక్కడే చక్కని తోటలు భవనాలు ఎవరికి తగినట్లు వారు నిర్మించుకుని నివసిస్తున్నారు. బోటులో వెళ్లే మమ్మల్ని చూచి ఆ ఇరుప్రక్కల ఇళ్ళలోని థాయిలాండ్ ప్రజలు పిల్లలు పెద్దవారు కూడ చిరునవ్వులతో స్నేహపూర్వకంగా చేతులూపుతూండే వారు. మేమూ పోటీపడ్డట్లు స్నేహపూర్వకంగా వారికి విష్ చేస్తూ పోతూండేవాళ్ళము అదొక వింతైన అనుభవం మాకు. దాదాపు మూడు మైళ్ళదూరం అలానదిలో వెళ్ళాక బోటుమీంచి దిగి కొయ్యదుంగల మీదుగా దాటితే అక్కడే ఫ్లోటింగ్ మార్కెట్. అదొక పెద్ద షాపింగ్ సెంటర్ చూడటానికి చాల బాగుంది. ఆ మార్కెట్ కూడ నదిలో నీటిమీద నిర్మించినదే. ఆ ప్రాంతాలు తయారుచేసిన బొమ్మలు అనేక రకాల వస్తువులూ దొరుకుతాయి. కొంత సేపు ఆ మార్కెట్టంతా చూచి. తిరిగి బోటులో సిటీకి చేరాము. సిటీలో పురాతన బౌద్ధ దేవాలయాలు. పరిసర ప్రాంతాలు చూచాము. ఆ మరునాడు అక్కడ అగ్రికల్చరల్ డే. చాలా ఆఫీసులకు శలవు దినమట ఆరోజు. మన ఏరువాక పౌర్ణమి లాగన్నమాట. ఆదేశపు రాజుగారి పర్యవేక్షణలో పూజచేసి ఏరువాక సాగుతారు. విదేశీయులమైన మాకు దగ్గరకు వెళ్ళి ఆ వుత్సవం చూచే అవకాశం యిచ్చారు వారు.

## తైపే

ఇవన్ని చూచుకొని మూడవరోజు సాయంత్రం జపాను వెళ్ళడానికి ఏర్ పోర్ట్‌కు చేరాము. మేము ఎక్కిన విమా

యస్. సుగుణాదేవి

నం ఆరోజు ఫ్లైట్ డిలే అవటంవల్ల తిన్నగా జపాన్ వెళ్ళలేదు. రాత్రి పన్నెండు గంటల తర్వాత విదేశాల నుండి వెళ్ళే విమానాలు జపాన్‌లో దిగకూడదనే నియమం వున్నదట. అందువల్ల మేము ప్రయాణించే విమానం తైపేలో ఆపారు. తైపే ఏర్ పోర్ట్ చూడవలసిందే కాని చెప్పనలవి కానంత అద్భుతంగా వుంది. విమానంనుండి దిగి నడిచిగాని బస్సులోగాని ఏర్‌పోర్ట్ భవనంలోకి వెళ్ళనవసరంలేదు. విమానంలో కాలు తిన్నగా ఏర్‌పోర్ట్ భవనంలో